TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 165 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శుక్రవారం.09.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## వికసిత్ భారత్ అంటే పేదల పొట్టగొట్టడమేనా?

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం అంబానీ, అదానీల కోసమే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (నరేగా)లో మార్పులు చేసిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. వారికి కారుచౌకగా కూలీలను పంపేందుకే ఇలాంటి కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉధృత పోరాటాలు నిర్వహించటం ద్వారా ఈ విషయంలో ప్రధాని మోడీతో ప్రజలకు క్షమాపణలు చెప్పిస్తామని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్ అంటే పేదల పొట్టగొట్టటమేనా? అని సీఎం ప్రశ్నించారు. ఉపాధి చట్టాన్ని పునరుద్ధరించే వరకు పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. బీజేపీ విధానాలతో దేశానికి తీవ్ర నష్టమని, అందువల్ల రాహుల్ గాంధీని ప్రధానిని చేయటమే తక్షణ అవసరమని నొక్కి చెప్పారు. ఇందుకనుగుణంగా కాంగ్రెస్‌కు చెందిన ప్రతీ కార్యకర్త కంకణబద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఆ పార్టీ విస్తృత కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని 80 శాతం మంది ప్రజలు ఉపాధి చట్టంలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఇంతటి కీలకమైన చట్టంలో మార్పులు చేయటం ద్వారా మోడీ ప్రభుత్వం పేదల పొట్టగొడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెట్టిచాకిరీని నిర్మూలించి, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, ఓటు హక్కును అందించిన చరిత్ర మహాత్మాగాంధీ, అంబేద్కర్‌లదని గుర్తుచేశారు. ఆ చరిత్రను వక్రీకరించేందుకు బీజేపీ యత్నిస్తోందని, అందులో భాగంగానే 'ఉపాధి' చట్టంలో మహాత్ముని పేరును తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో 400 సీట్లు సాధించటం ద్వారా రాజ్యాంగాన్ని మార్చేందుకు, తద్వారా అంబానీ, అదానీలకు దేశాన్ని అప్పగించేందుకు కాషాయ పరివారం కుయుక్తులు పన్నిందని దుయ్యబట్టారు. అయితే ప్రజలను అప్రమత్తం చేసిన తమ పార్టీ.. అలాంటి కుట్రలను అడ్డుకుందని చెప్పారు. మూడోసారి అధికారంలోకి వచ్చాక బీజేపీ ఓటు ప్రక్షళన పేరుతో 'సర్' కార్యక్రమాన్ని తెచ్చి పేదలు, మైనార్టీల ఓటు హక్కును తొలగించేందుకు ప్రయత్నిస్తోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.

అదే జరిగితే పేదలకు రేషన్ కార్డు, ఆధార్ కార్డుతోపాటు సంక్షమ కార్యక్రమాలు అందకుండాపోతాయని హెచ్చరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎవరెవరు అధికారంలో ఉండాలనే దాన్ని నిర్ణయించే అధికారం తనకే ఉండాలని బీజేపీ భావిస్తోందని విమర్శించారు.' దేశంలో వికసిత్ భారత్ ఎక్కడుంది?' అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రశ్నించారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని రద్దు చేసి తెచ్చిన 'వీబీజీరామ్‌జీ' పేరులోనే గందరగోళముందని ఎద్దేవా చేశారు. తెలుగు రాష్ట్రాల వేదికగా వచ్చిన ఉపాధి హామీ చట్టం పేదల ఆత్మగౌరవాన్ని పెంచిందనీ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గతంలో మోడీ తెచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి రాహుల్ గాంధీ విజయం సాధించారనీ, దేశ రైతులకు మోడీతో క్షమాపణలు చెప్పించారని ఆయన గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మొదటి రోజు రాష్ట్ర ఎంపీలు కేంద్రం ముందు నిరసన గళం విప్పాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

ఇంటింటి ప్రచారం

వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని చోట్ల కాంగ్రెస్ జెండా ఎగరాలని సీఎం ఆకాంక్షించారు. సర్పంచ్ ఎన్నికల్లో సమిష్టి కృషితో 66శాతం సీట్లను గెలుచుకున్నామని గుర్తు చేశారు. కార్యకర్తల కష్టార్జితంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచామని, ప్రస్తుతం ఆ కార్యకర్తలను గెలిపించుకునే సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. వారి గెలుపు కోసం తాను ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తానని తెలిపారు.

ములుగు సభకు సోనియా, రాహుల్, ప్రియాంక

ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ తీర్మానం చేశాయని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. కేంద్రం చర్యలకు నిరసనగా ఈనెల 20 నుంచి 30 వరకు ప్రతీ గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి కొత్త చట్టానికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని ఆయన సూచించారు. ఇందుకోసం అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు బాధ్యత తీసుకుని పని చేయాలని ఆదేశించారు. ప్రతి మండలానికి ఒక ఇన్‌చార్జిని నియమించాలని సూచించారు. తాను కూడా ఒక మండల బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఫిబ్రవరి 3 నుంచి అన్ని జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని చెప్పారు. ములుగులో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు.

విదేశాలను ఆకర్షించిన నరేగా : టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్

'నరేగా' విదేశీయులను సైతం ఆకర్షించి, ఆ చట్టం వివరాలను తెలుసుకునేలా చేసిందని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. అలాంటి చట్టాన్ని రద్దు చేసి తెచ్చిన వీబీ జీరామ్‌జీ చట్టానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేయాలని డీసీసీలను ఆదేశించారు. మరోపక్క నరేగా గొప్పతనాన్ని వివరిస్తూ ప్రతి నియోజకవర్గానికి 5వేల చొప్పున కరపత్రాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

సామ్రాజ్యవాదంకంటే బీజేపీ ప్రమాదం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సామ్రాజ్యవాదంకంటే బీజేపీ మరింత ప్రమాదమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ సంస్కరణలు, గొప్ప మార్పులు కాంగ్రెస్ తెచ్చిన చట్టాలతోనే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. బీజేపీ ఆ చట్టాలను రద్దు చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీపై లాఠీ ఎత్తేందుకు కూడా సామ్రాజ్యవాదులైన బ్రిటీష్ పాలకులు ఇష్టపడలేదని, కానీ ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం కలిగిన వ్యక్తులు ఆయన్ను కాల్చి చంపేశారని గుర్తుచేశారు. ఆ భావజాలం కలిగిన పాలకులు ఈ దేశానికే ప్రమాదకరమని హెచ్చరించారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టంలో వ్యవసాయ సీజన్‌లో ఏడాదిలో 60 రోజుల పాటు ఉపాధి పనులకు అవకాశం లేదని, దీంతో పేదలు పట్టణాలకు వలసపోయే ప్రమాదముందని అన్నారు. యజమానులు ఎంత కూలీ ఇస్తే అంత తీసుకునే దుస్థితి తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

దక్షణాదికి అన్యాయం

ఆయా రాష్ట్రాల నుంచి వచ్చే పన్నులను తిరిగి ఇచ్చే విషయంలో దక్షణాది రాష్ట్రాలకు కేంద్రం అన్యాయం చేస్తోందని డిప్యూటీ సీఎం విమర్శించారు. ఉత్తరాది రాష్ట్రాలు రూ.100 పన్ను కడితే రూ.300 వాటికి కేటాయిస్తున్నదని చెప్పారు. తెలంగాణకు మాత్రం రూ.100 కడితే రూ.45 మాత్రమే కేటాయిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీజీ రామ్‌జీ చట్టం రద్దు కోసం చేసే ఉద్యమంలో రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలందరూ పాల్గొంటారని ఆయన వివరించారు.

ఉపాధితో విప్లవాత్మక మార్పులు : మంత్రి ఉత్తమ్

ఉపాధి చట్టం దేశంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అలాంటి చట్టాన్ని బీజేపీ రద్దు చేసిందని విమర్శించారు. మోడీ తెచ్చిన కొత్త చట్టం గ్రామీణ కూలీలకు మరణ శాసనం లాంటిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నరేగా చట్టంలో మార్పులను సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్ష నటరాజన్, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, అజహరుద్దీన్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, ఏఐసీసీ నాయకులు ప్రవీణ్ చక్రవర్తి, ప్రభుత్వ సలహాదారులు కేశవ రావు, వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (పీఏసీ) సభ్యులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రెటరీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

## బాగున్నారా అమ్మా..!



మర్కుక్ :అమృత్ తెలంగాణ: దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన మేడారం జాతరను ఈ ఏడాది కూడా అంగరంగా వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ జాతరకు విచ్చేయాలని మాజీ సీఎం కేసీఆర్‌కు మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఆయన్ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. దాంతో పాటు ప్రసాదాలు, అమ్మవార్ల పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తన ఇంటికి వచ్చిన మహిళా మంత్రులను కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. సంప్రదాయబద్ధంగా వారికి చీరలు పెట్టి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎలాంటి రాజకీయాలకు ఆస్కారం లేకుండా జరిగే ఈ జాతరకు రావాలని కేసీఆర్, ఆయన సతీమణీ శోభమ్మకు ఆహ్వానపత్రాన్ని అందజేశామన్నారు. జాతరకు విచ్చేసేందుకు వారు సానుకూలంగా స్పందించారని, ఏదో ఒక రోజు హెలికాప్టర్ ద్వారా రావడానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. దేశ విదేశాల నుంచి సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తులు వస్తుంటారన్నారు. 1996లోనే ప్రభుత్వం మేడారం జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. రెండేండ్లకొకసారి వచ్చే ఈ జాతరకు.. ఈ యేడు సీఎం రేవంత్‌రెడ్డి దాదాపు రూ.200కోట్లు వెచ్చించి శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టారని తెలిపారు. కాగా మంత్రుల వెంట కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి, మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్, వరదరాజుపూర్ సర్పంచ్ మాడవైన కిష్టయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు

## నీళ్ల ద్రోహి కేసీఆరే.. అడ్డుకున్నది బీజేపీయే..

కరీంనగర్ :అమృత్ తెలంగాణ: తెలంగాణకు నీళ్ల విషయంలో తీరని ద్రోహం చేసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆరేనని, ఆనాడు అడుగడుగునా ఉద్యమాలు చేసి అడ్డుకున్నది బీజేపీయేనని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు అసెంబ్లీ సాక్షిగా బూతులు తిట్టుకుంటూ, అబద్ధాలు ఆడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జల్‌శక్తి శాఖ సలహాదారు వెదిరె శ్రీరాం సహకారంతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపాలని తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడే అనేకసార్లు లేఖలు రాశానని, కేంద్రంతో కొట్లాడానని చెప్పారు. నాడు ఏపీ ప్రభుత్వంతో కుమ్మక్కై కేసీఆర్ అపెక్స్ కౌన్సిల్ సమావేశాలకు డుమ్మా కొట్టారని,



కేంద్రం జోక్యంతోనే కేఆర్ఎంబీ ద్వారా రాయలసీమ ప్రాజెక్టు ఆగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగితే.. కేవలం రూ.9వేలకోట్ల విచారణకే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు పరిమితమయ్యారని ప్రశ్నించారు. తక్షణమే దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల అమలు, బీఆర్ఎస్ పదేండ్ల అవినీతిపై అసెంబ్లీలో చర్చ జరపాలన్నారు. కమీషన్ల కక్కుర్తిని పక్కనపెట్టి కృష్ణానది జలాల్లో రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూడాలని, ఇందుకు కేంద్రం సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అవినీతి అక్రమాలను బయటపెడుతున్న కల్వకుంట్ల కవితకు హ్యాట్సాప్, అవినీతి బయట పెట్టే వారికి తాము అండగా ఉంటామని తెలిపారు.

## చంద్రబాబు కోసం రైతుల పొట్ట కొడుతున్న కాంగ్రెస్

హైదరాబాద్ అమృత్ తెలంగాణ:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) అన్నారు. అది పూర్తయితే కేసీఆర్‌కు పేరొస్తుందనీ, ఏపీ సీఎం చంద్రబాబుకు కోపం వస్తుందనే పనులు చేపట్టడం లేదన్నారు. సాగునీరు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పొట్ట కొడుతోందని చెప్పారు. గురువారం హైదరాబా ద్‌లోని తెలంగాణ భవన్‌లో కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి సర్పంచ్ రంజిత్ సహా ఆయన అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ రెండేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఎగవేతలు, కూల్చివేతలు, పేల్చివేతలే కాంగ్రెస్ మార్క్ ప్రగతి అని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలు ఎగవేశారనీ, 420 హామీలతో ప్రజలను మోసం చేశారనీ, హైడ్రా వంటి అరాచక చర్యలతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్నారని విమర్శించారు. చెక్‌డ్యామ్‌లు కట్టాల్సిన చోట అవే చెక్‌డ్యామ్‌లను పేల్చడం ప్రపంచ చరిత్రలో ఎక్కడా కనిపించలేదని చెప్పారు.




బీఆర్ఎస్ హయాంలో చెక్ డ్యామ్‌లు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు నిర్మిస్తే కాంగ్రెస్ కేవలం విధ్వంసం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. రాష్ట్రంలో రైతన్నలను ఈ ప్రభుత్వం అష్టకష్టాల పాలు చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో 11 సార్లు రైతుబంధు ఇచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ రెండేండ్లలో ఒక్కసారే రైతు భరోసా ఇచ్చిందన్నారు. రూ.15 వేలు ఇస్తామని వాగ్ధానం చేసి రూ.12 వేలే ఇస్తున్నదనీ, ఇది రైతులకు చేసిన ద్రోహమని అన్నారు. యూరియా కోసం రైతులు చెప్పులు వరుసలో పెట్టి యుద్ధాలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. షాప్‌ల్లో యూరియా లేనప్పుడు యాప్‌లో ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల అమలుకు దిక్కులేదు కానీ కొత్తగా యూరియా కార్డు పేరుతో ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని విమర్శించారు. నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారని అన్నారు. చంద్రబాబుకు భయపడి పాలమూరు ప్రాజెక్టును పండబెట్టారని చెప్పారు. నార్లాపూర్ రిజర్వాయర్ వద్ద కేసీఆర్ స్వయంగా బటన్ నొక్కి 145 మెగావాట్ల విద్యుత్‌తో పంపులను నడిపించి కృష్ణా నీటిని ఉప్పొంగించారని గుర్తు చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డికి నదులపై, జలవనరులపై కనీస అవగాహన లేని అజ్ఞాని అని విమర్శించారు. భాక్రా నంగల్ ప్రాజెక్టు హిమాచల్ ప్రదేశ్‌లో ఉన్నప్పటికీ, స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో అది తెలంగాణాలో ఉందని చెప్పారని అన్నారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో కూడా తెలియని నాయకుడు రేవంత్‌రెడ్డి అని చెప్పారు. మంత్రి జూపల్లి కృష్ణారావు స్వార్థపూరిత అవకాశవాది అని అన్నారు. మంత్రి పదవిని కాపాడుకోవడం కోసమే రేవంత్‌రెడ్డిని పొగుడుతున్నారని వివరించారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గొప్ప విజయం సాధించిందని చెప్పారు. మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి బీఆర్ఎస్ శ్రేణులు ఏకమై పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరైనా కేసీఆర్ కోసం కారు గుర్తుకే ఓటేయాలని కోరారు. సంక్రాంతి తర్వాత కొల్లాపూర్‌లో పర్యటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి వి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డి, ఆంజనేయగౌడ్, కిశోర్‌గౌడ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన రైతులు

## కండ్లపల్లి చెరువు నీటి వృథ అవుతుంది అని వెల్లడి.

## అధికారులతో మాట్లాడిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 08: జగిత్యాల కండ్లపల్లి చెరువు మత్తడి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని నీరు హృద అవుతుంది రైతులం అందరం నష్టపోతాం అని జీవన్ రెడ్డికి తెలిపారు చెరువు క్రింద 100ల ఎకరాల భూమిలో రైతులు పంట నారు వేసుకున్నారు గుర్తు తెలియని వ్యక్తులు చెరువు మత్తడిని బ్రీచ్ చేశారు వారి పైన చర్యలు తీసుకోవాలని సూచించారు,అధికారులతో మాట్లాడిన జీవన్ రెడ్డి,ఒక వేళ ఇరిగేషన్ సిబ్బంది మరమ్మతుల కోసం చేసిన రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వనిది క్రాప్ హాలిడే ప్రకటించనిది ఎలా చేస్తారు అని అడిగారు రైతులు నారు పోసుకున్నారు వారు పంట నష్టపోకుండా వెంటనే మత్తడి పున నిర్మాణం చేయించాలి మత్తడి మరమ్మతులు ప్రధానం కానీ రైతులకు ముందస్తు సమాచారం తెలపకుండా చేయవద్దు అని అన్నారు

మార్చి నెలలో పొలాలు అయిపోయిన తర్వాత చేయాలని క్రాప్ హాలిడే ప్రకటించనిది మరమ్మతులు చేస్తే రైతులు నష్టపోతారు అని అధికారులకు సూచించారు వెంటనే మత్తడి పూడ్చాలని అధికారులకు సూచించారు

# సదర్మాట్ బ్యారేజీ పనులు తక్షణమే పూర్తి చేయాలి:. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సదర్మట్ పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సదర్మట్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా మామడ జనవరి 8 అమృత్ తెలంగాణ మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న సదర్మాట్ బ్యారేజీకి సంబంధించిన మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ సదర్మాట్ బ్యారేజీని పరిశీలించారు. త్వరలో బ్యారేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు. ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యారేజీ ఆయకట్టు మీద రహదారి పనులు పూర్తి చేయాలని తెలిపారు. బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తయిందని, మిగిలి ఉన్న పనులను కూడా ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు ఎస్పీ సాయి కిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ అధికారులు, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా అధికారులతో కలిసి సదర్మట్ బ్యారేజ్ ని పరిశీలిస్తున్న కలెక్టర్

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు....





విద్యాశాఖ అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షలపై సమీక్ష జరుపుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్

నిర్మల్ జిల్లా జనవరి 8 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 6652 మంది ప్రథమ సంవత్సర, 6473 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం కలిపి 13125 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సీఎం కప్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

## సీఎం కప్ క్రీడాజ్యోతి (టార్చ్) ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్.



సీఎం కప్ పోటీలో భాగంగా విద్యార్థికి బహుమతి అందిస్తున్న జిల్లా కలెక్టర్



సీఎం కప్ పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా జనవరి 8 అమృత్ తెలంగాణ విద్యార్థులంతా సీఎం కప్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు సీఎం కప్ భారీ క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లాకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో చదువుతో పాటు క్రీడలకు సమప్రధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు, రూరల్ టు గ్లోబల్ అనే నినాదంతో సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలవడమే ముఖ్యం కాదని, క్రీడల్లో పాల్గొనడమే అత్యంత ముఖ్యమని వివరించారు. ఈ పోటీలలో జిల్లా విద్యార్థులు అధిక సంఖ్యలో తమ పేర్లను నమోదు చేసుకొని, పోటీలలో పాల్గొనాలని సూచించారు. రెండవ ఎడిషన్ సీఎం కప్ పోటీలను, ఈనెల 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు గ్రామీణ స్థాయి, 28 నుంచి 31 తేదీలలో మండల స్థాయి, ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నియోజకవర్గాల స్థాయి, 10 వ తేది నుంచి 14 వ తేదీలలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడంతోపాటు, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19వ తేదీ నుంచి 26వ తేదీల మధ్యలో నిర్వహించబడతాయని అన్నారు. 44 క్రీడాంశాలలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తుందని వివరించారు. గత సీఎం కప్ పోటీలలో జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబరిచి ఎన్నో పతకాలను సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు, వ్యక్తిత్వ వికాసం అలవరుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను క్రీడల్లో ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కూడా క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ఆటలు ఆడేందుకు వీలుగా మరమ్మత్తులు చేయడంతో పాటు, సుందరీకరణ, అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. అవసరమైన నిధులతో స్టేడియం ప్రధాన గేటును ఏర్పాటు చేయడంతో పాటు, మరిన్ని మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. రాజస్థాన్ లో జరిగిన ఖేలో ఇండియా పోటీలలో యోగ పోటీలలో కాంస్య పథకాన్ని సాధించిన దిలీప్ ను ఈ సందర్భంగా కలెక్టర్ శాలువాతో సన్మానించి, పతకం, జ్ఞాపికలను బహుకరించారు. శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులంతా చిన్ననాటి నుంచి చదువుతోపాటు క్రీడలకు కూడా సమానమైన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సీఎం కప్ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. క్రీడలను జీవితంలో తమ కెరీర్ గా ఎంచుకోవచ్చు అని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదించిన పలువురు భారతదేశ క్రీడాకారుల విజయాలను ఉదహరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉద్యోగాల ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం స్టేడియంలో సిద్ధం చేసిన పిల్లల ఉద్యానవనాన్ని, అందులో ఏర్పాటుచేసిన పిల్లల ఆట వస్తువులను పరిశీలించారు. పిల్లలకోసం అందుబాటులోకి తెచ్చిన పార్కు బాగుందని కితాబిచ్చారు. మరింత పచ్చదనం పెట్టడంతో పాటు, మరిన్ని అటవస్తులు ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియం పరిసరాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఈఓ భోజన్న, సిపిఓ జీవరత్నం, మైనార్టీ సంక్షమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబానికి గేదె పంపిణి



బాధిత కుటుంబానికి గేదెను అందిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జనవరి 8 అమృత జనవరి 8 అమృత తెలంగాత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమాడ గ్రామానికి చెందినహాహానీరటి గంగాధర్ అనే రైతు గతహాహాఏడాది క్రితం ఆశించినంత పంట దిగుబడి రాలేదని మనోవేదనకు గురై పంట పొలంలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నహాహాబాధిత కుటుంబానికి రూరల్ డెవలప్ మెంట్ సర్వీస్ సొసైటీ వారి ఆర్థిక సహకారంతో రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న, గారి ఆధ్వర్యంలో యాభై వేల రూపాయల విలువ గల గేదెను పంపిణి చేయడం జరిగింది. ఈ కుటుంబానికి జీవనోపాధి అభివృద్ధి కోసం భార్య సవితకు గేదె పెంపకం ద్వారా సంతతి పునర్పుత్తి చెందుతు వీటి ద్వారా వచ్చే ఆదాయంతో వీరి పిల్లలకు ఉన్నతమైన విద్య మరియు వైద్యాపరంగానే కాకుండా కొంత కుటుంబం ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని మరియు ఈ కుటుంబానికి గేదెను పంపిణి చేయడంతో నెలసరి ఆదాయం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికి వివిధ సంస్థల ద్వారా రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో రైతు ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాలకు పలు విధాలుగా జీవనోపాధి మెరుగు పరుచుకోవడం కోసం , గేదెలు,ఆవులు,మేకలు గొర్రెలు, పిండిగిర్నీ, కుట్టుమిషిన్స్, కిరాణా షాప్, వీటి ద్వారా ఈ కుటుంబాలకు ఆర్థికంగా చేయూతతో వారి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎన్నో విధాలుగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూనే ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, పరికిపండ్ల స్వదేశ్ ఎన్ఆర్ఐ. స్టేట్ అడ్వైజరి కమిటీ మెంబర్, వీ శంకర్, సామజిక కార్యకర్త, నాయకులు అరుగుల రమణ,నిరటి గంగామణి, ప్రేమలతో పాటు వినోద్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కప్ ర్యాలీ .. పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులు



సీఎం కప్ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు అధికారులు గ్రామస్తులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జనవరి 8 అమృత్ తెలంగాణ గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఈ సంవత్సరం నిర్వహించే సీఎం కప్ ర్యాలీని నర్సాపూర్ జి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో పుష్పలత గారు, తహసిల్దార్ శ్రీకాంత్ గారు మరియు సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి గారు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే గొప్ప సంకల్పంతో సీఎం కప్ ను నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మండల విద్యాధికారి సాయన్న గారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న క్రీడాకారులు, వివిధ క్రీడాంశాలలో పాల్గొనడానికి పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆకాంక్షించారు. ర్యాలీ తదనంతరం మనవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ గణేష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర కుమార్, ఫిజికల్ డైరెక్టర్ దర్శనం దేవేందర్, ఉపాధ్యాయులు భూమేష్ తోపాటు, వివిధ పాఠశాలల పీఈటీలు, విద్యార్థులు, యువకులు మొదలగువారు పాల్గొన్నారు.

# మేడిపల్లి(పడమర) ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డిస్టిక్ లెవెల్ ఇన్స్పెక్షన్ ప్యానల్ టీం.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 08: జడ్పిహెచ్ఎస్ మేడిపల్లి (పడమర) పాఠశాలను బి.రాజేందర్ పి.జి.హెచ్ఎం ఆధ్వర్యంలో ఒక్కో సబ్జెక్టు ఎక్స్పర్ట్స్ తో పాఠశాలను సందర్శించడం జరిగింది.పాఠశాల ప్రార్థన సమయానికి చేరుకొని, ఒక్కో పీరియడ్లో ఏ సబ్జెక్టు టీచర్ ఏ తరగతి కి పాఠం చెబుతున్నాడో ఆ సబ్జెక్టు టీచర్ అందులోకి వెళ్లి పాఠం విని విద్యార్థులను కూడా చదివించడం, రాసిన నోటు పుస్తకాలను కూడా చెక్ చేయడం జరిగింది. తర్వాత ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నోడల్ అధికారి, వచ్చిన సబ్జెక్టు ఎక్స్పర్ట్స్ వారు పరిశీలన అంశాలను వివరించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులను, విద్యార్థులకు మంచి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా పదవ తరగతిలో వెనుకబడిన విద్యార్థులను ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరు నుండి 9 తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకొని వారిని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు .. మొత్తానికి పాఠశాల చక్కని వాతావరణం లో కొనసాగుతుందని టీం మొత్తం సంతృప్తిని వెలుబుచ్చారు. ఈ టీంలో బి.రాజేందర్ సార్ తో తెలుగు మనోహర చారి,హిందీ జి.రాజేంద్ర ప్రసాద్, ఆంగ్లమ్ పి.ధర్మదీప్, గణితం ఆజాద్ అక్బర్, ఫిజిక్స్ అబ్దుల్ భారీ, జీవశాస్త్రం బి.గంగాధర్, సాంఘిక మ్యాన శ్రీనివాస్,, పాల్గొన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిహెచ్ నాగమణి, ఉపాధ్యాయులు శ్రీదేవి,పద్మలత,నాగన్న, జ్యోతి, భీమన్న,లక్ష్మి, సొప్పరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నేడు భైంసాకు రానున్న మల్కాజిగిరిఎం.పి . ఈటెల రాజేందర్

సర్పంచ్ ల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు......



ఎంపీ ఈటెల రాజేందర్

నిర్మల్ జిల్లా భైంసా జనవరి 8 అమృత్ తెలంగాణ శుక్రవారం భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో చేపట్టే సర్పంచ్ ల సన్మాన కార్యక్రమానికి మాజీ మంత్రి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు బిజెపి నేత ఈటెల రాజేందర్లి హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్లి తెలియజేశారు. అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

# సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా భైంసా జనవరి 8 అమృత్ తెలంగాణ భైంసా లోని ఎస్.ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో చేపట్టే సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్, బిజెపి జిల్లా అధ్యక్షులురితిష్ రాథోడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రావాల్సి ఉండగా ఢిల్లీలో ఐర్లాండ్ ప్రతినిధి బృందం చే అత్యవసర భేటీ ఉండడంతో ఆయన కార్యక్రమం రద్దయిందని తెలిపారు. సన్మాన కార్యక్రమం యధావిధిగానే కొనసాగుతుందని బిజెపి నాయకులు కార్యకర్తలు, సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డ్ మెంబర్లు పెద్ద మొత్తంలో తరలి రావాలన్నారు.. ఈ కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపి నగేష్ హాజరవుతారని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్ష నటరాజన్ తో భేటీ అయిన బోస్లె నారాయణ రావు పాటిల్





కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

నిర్మల్ జిల్లా భైంసా జనవరి 8 అమృత్ తెలంగాణ ముధోల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బోస్లె నారాయణ రావు పాటిల్, తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్ష నటరాజన్ ను హైదరాబాద్ లో భేటీ అవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో స్థానిక ఎన్నికల్లో పార్టీ పనితీరు, వచ్చే మునిసిపల్ ఎన్నికల్లో పార్టీ యొక్క ప్రణాళికలు వివరించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను సంక్షమ పథకాల అమలు మీనాక్ష నటరాజన్, తో బేటీలో చర్చకు వచ్చాయని ఆయన తెలిపారు.

# గొల్లగాట్లో చలి దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న అదనపు జిల్లా కలెక్టర్ శ్యామల దేవి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం భీంపూర్ మండలంలోని గొల్లగాట్ గ్రామంలో గురువారం చలి దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్యామల దేవి, అసిస్టెంట్ కలెక్టర్ సలోని చాబ్రా ముఖ్య అతిథులుగా హాజరై దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పేదలు, వృద్ధులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతోందని తెలిపారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మనోహర్ రావు, ఎంపీడీవో, తహసీల్దార్తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాల సంక్షమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ.




మాల సంఘం క్యాలెండర్ ని ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు సంఘ నాయకులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ మన దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో మనము అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ గారు తన జీవితాన్ని ధారపోశారు. మనం కూడా మన వారి కోసం, మన జాతి అభ్యున్నతి కోసం పాటుపడాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. మనం ఈ సౌకర్యాలు పొందుతున్నామంటే అంబేద్కర్ గారి నిర్విరామ కృషి ఫలితమేనని తెలియజేశారు. మన మాలలు ఎక్కడ ఉన్న వారి అభ్యున్నతి కోసం అందరూ కృషి చేయాలని తెలియజేశారు. అంబేద్కర్ గారి పే బ్యాక్ టు సొసైటీ నినాదాన్ని అందుపుచ్చుకొని వెనుకబడిన మన వారి జీవితాల్లో వెలుగు నింపడానికి ఎప్పుడు ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ ,జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీ మేకల మల్లన్న , జిల్లా కోశాధికారి గంపల ప్రభాకర్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బేర దేవన్న ,సీనియర్ నాయకులు సింగరి అశోక్ ,మాజీ అధ్యక్షులు మెట్టు ప్రహ్లాద్ , మహిళా ఉపాధ్యక్షులు శ్రీమతి మర్రి విజయ, శ్రీమతి లక్ష్మ, శ్రీమతి సుకన్య,మేదరి స్వామి సంటి రవి , చిలుక పొచ్చన్న , రాజేశ్వర్ గంగన్న బొబ్బిలి స్వామి , ప్రతిహార ప్రభాకర్ మరియు మాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బూరం సంజీవ్ ను సన్మానించిన గోధూర్ సర్పంచ్ ,ఉప సర్పంచ్



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: జనవరి 8 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బురశీసంజీవ్ కు మెక్సికో యూనివర్సిటీ డాక్టరేట్అవార్డు వచ్చిన సందర్భంగా గోధూర్ గ్రామపంచాయతీ వద్ద భూరం సంజీవ్ని సర్పంచి బండి రాజేష్, ఉపసర్పంచ్ ఓంకార్ లక్ష్మణులు ఘనంగా సన్మానించారు మా గోధురూ వాసీకి డాక్టరేట్ రావడం మా అందరికీ గర్వకారణమని అన్నారు సన్మాన కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ హర్షత్, తేలు కంటి గంగాధర్, దేవేందర్ కోటగిరి చైతన్య, రొయ్యల సత్యం,కోటగిరి, అనంతశీ, అసాద్ , వంశీ ,రహీం తదితరులు పాల్గొన్నారు

# గోధూర్ లో సర్పంచ్ అధ్యక్షతన మొదటి గ్రామసభ



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ :జనవరి 8 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ బండి రాజేష్ అధ్యక్షతన, నూతన పాలకవర్గ ,పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలోమొదటి గ్రామ సభ నిర్వహించారు, ఇట్టి గ్రామసభలో గ్రామ ప్రజలు నూతన పాలకవర్గం పెద్దమనుషులు యువకులు మహిళలు అధికారులు అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలకు డాక్టర్ ,ఏఎన్ఎం ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి, వెటర్నరీ డాక్టర్ వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొని గ్రామ అభివృద్ధి పై పలు సూచనలు చేస్తూ ఉద్దేశాలను వివరించారు, సర్పంచ్ బండి రాజేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై ప్రతి ఒక్క వ్యక్తి అధికారులు అనధికారులు అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటు పడతామని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సర్పంచ్ బండి రాజేష్,ఉపసర్పంచ్ ఓంకారి లక్ష్మణ్, మండల విద్యాధికారి బండారి మధు,వార్డ్ సభ్యులు ,పంచాయతీ సెక్రెటరీ హర్షత్, కారోబార్ దేవేందర్, మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి , మెట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరశీసంజీవ్, తెలుకశీటి గంగాధర్, డాక్టర్ సౌమ్య, కోటగిరి చైతన్య అనంతం, సత్యం, రహీం గ్రామ ప్రజలకు పాల్గొన్నారు

# సంక్రాంతి పండగా వాతావరణాన్ని నెలకొల్పిన మోహనరావు పాటిల్ ప్రజా ట్రస్ట్ లైబ్రరీ అభ్యర్థులు




మాట్లాడుతున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు సన్మానిస్తున్న ప్రజా ట్రస్ట్ నాయకులు

నిర్మల్ జిల్లా జనవరి 8 అమృత్ తెలంగాణ మోహనరావు పాటిల్ ప్రజ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైబ్రరీనందు వివిధ పోటీలకు సన్నద్ధం అవుతున్న మహిళా అభ్యర్థులకు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మొగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది. పోటీలలో గెలిచిన అభ్యర్థులకు ట్రస్ట్ చైర్మన్ మోహనరావు పాటిల్ చేతులమీదుగా బహుమతులు అందచేయడం జరిగింది మొదటి బహుమతి =. లత, రెండవ బహుమతి ఖ. శృతి, మూడవ బహుమతి స్వప్న గారికి అదే విధంగా పోటీలో పాల్గొన్న 10 మంది అభ్యర్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది,లి అదే విధంగా ట్రస్ట్ చైర్మన్ మోహనరావు పాటిల్ గారు మాట్లాడుతూ 2024–2025 లో జరిగిన పరీక్షలలో వెలువడిన ఫలితాలలో ట్రస్ట్ లైబ్రరీ నుండి 12 టీచర్ జాబ్ లు సాధించడం జరిగిందిలి .అని మళ్ళీ జరగబోయే పరీక్షలకు మంచి ఫలితాలతో విజయం వైపు అడుగులు వేయాలని అభ్యర్థులు అందరూ కష్టపడి ఉద్యోగాలు సాధించాలని మాట్లాడడం జరిగింది. తెలంగాణ లో 11 తేదీ నాడు జరగబోయే ంజు పరీక్ష లో అందరూ బాగా రాయాలని లైబ్రరీ లో చదువుతున్న టీచర్ అభ్యర్థులకు కోరడం జరిగింది

# అట్టహాసంగా సీఎం కప్ఉ2025 క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా





ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ముఖ్యమంత్రి కప్ఉ2025 (రెండో ఎడిషన్) క్రీడా పోటీల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా జ్యోతి (టార్చ్ రిలే) ర్యాలీ గురువారం అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్రీడా జ్యోతి వెలిగించి, పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ స్థానిక కొమురం భీం కూడలి వరకు కొనసాగింది. అనంతరం విద్యార్థులు మానవహారం ప్రదర్శించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. జిల్లాలోని యువత పెద్ద సంఖ్యలో ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ‘రూరల్ టు గ్లోబల్ల నినాదంతో గ్రామీణ స్థాయి క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే సీఎం కప్ లక్ష్యమని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, గెలవడమే కాదు పాల్గొనడమే ముఖ్యమని అన్నారు. జిల్లాలోని విద్యార్థులు అధిక సంఖ్యలో పేర్లు నమోదు చేసుకొని పోటీల్లో పాల్గొనాలని సూచించారు. సీఎం కప్ పోటీలను ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామీణ స్థాయిలో, 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయిలో, 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలను ఫిబ్రవరి 19 నుంచి 26 మధ్య నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొత్తం 44



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్రాజర్షి షా

క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయని వివరించారు. గత సీఎం కప్ పోటీల్లో జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను క్రీడల్లో ముందుకు తీసుకెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. సీఎం కప్ పోటీలను సమన్వయంతో విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఎల్డిఎం ఉత్పల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, క్రీడా కోచ్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా కలెక్టర్ మరియు అది అధికారులు




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించినప్పుడే అమూల్యమైన మానవ ప్రాణాలను కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ఉ1లో నిర్వహించిన “2026 జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు” అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రోడ్డు భద్రతపై ప్రదర్శించిన నాటికలు, ఉపన్యాసాలు అందరినీ ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన కేవలం పెద్దలకే కాకుండా చిన్ననాటి నుంచే విద్యార్థులకు కలగాలనే ఉద్దేశంతో పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతివేగం అత్యంత ప్రమాదకరమని, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్బెల్ట్ ధరించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు సంకేతాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు



భద్రతతో పాటు చదువుపై కూడా దృష్టి సారించి, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో కష్టపడి చదివి జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు, విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, మండల విద్యాధికారి సోమయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలాదేవి, కోఆర్డినేటర్ తిరుపతి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండలంలో పాఠశాలలను సందర్శించి, క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్. విద్యార్థులకు ఉత్తేజబరిత సందేశం.





మల్లాపూర్ అమృత్ తెలంగాణ జనవరి 8 మల్లాపూర్ మండలం లోని రాఘవపేట జిల్లా పరిషత్ హై స్కూల్ తో పాటు మల్లాపూర్ జూనియర్ కళాశాలను సందర్శించిన ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ ఈసందర్భంగా విధ్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ,గత సంవత్సరం ఉత్తీర్ణత శాతం తక్కువ రావడం పట్ల ఆందోళన,అసంతృప్తి వ్యక్తపరిచారు.ప్రతి విద్యార్థి ఎలాంటి ఒత్తిడికిలోను కాకుండా పట్టుదలతో చదవాలని , మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ రోజువారీ అధ్యాయన ప్రణాళిక సక్రమంగ పాటిస్తూ,ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సూచనలు తప్పక పాటిస్తూ ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని పిల్లలకు సూచించారు.అలాగే మల్లాపూర్ మండల కేంద్రం నెజంతీ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న ఎజూశ్రీ -4 (మల్లాపూర్ ప్రీమియర్ లీగ్) ను ప్రారంభించారు. ఆట అనేది కుల, మత రాజకీయబేధాలు లేకుండా ఆడాలని,యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడల్లో దృష్టి పెట్టాలని ,ప్రతిజట్టు ఒక స్పిరిట్ తో ఆడాలని, ఆటల్లోనైనా జీవితం లోనైనా గెలుపు ఓటములు సమానంగా తీసుకుంటూ ముందుకెళ్లాలని నేను ప్రతిపక్షంలో ఉన్నా మీకోసమే పాటుబడతానని స్వతహాగా డాక్టర్ అయినా నాకు ప్రజల బాధే నాబాధ అని మాట్లాడుతూ ఈ మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ ఘన విజయం సాధించాలని ఆటగాళ్ళందరికి శుభాకాంక్షలు చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ తో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్,మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## సీనియర్ సిటిజన్ క్యాలండర్ ఆవిష్కరించిన ఆర్ డి ఓ శ్రీనివాస్.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 08: ఆర్డిఓ శ్రీనివాస్ చేతుల మీదుగా సీనియర్ సిటిజన్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో శ్రీనివాస్ సీనియర్ సిటిజెన్లకు వారి కార్యవర్గానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు ఉజ్జల బుచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి చౌడాల కమలాకర్, ఉపాధ్యక్షులు మదనపల్లి స్వామి రాజారాం,గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు అక్షరమాల ఉల్లాస్. కార్యక్రమం లో పాల్గొన్న అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 08: మెట్ పల్లి పట్టణంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా మహిళా భవనంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి పథకమైన యు ఎల్ ఎల్ ఏ ఎస్ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పట్టణ మహిళా స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు వ్రాయడం చదవడం నేర్చుకోవడం అమ్మకు అక్షరమాల కార్యక్రమం శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అందరూ చదవడం రాయడం నేర్చుకోవాలని ఈ కార్యక్రమం నిర్దేశించిన పాఠ్యాంశాల వికాసం పుస్తకాలు సిలబస్ పూర్తి చేసుకుని తెలంగాణ ఓపెన్ స్కూలింగ్ సిస్టం ద్వారా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి




కమిషనర్ టి మోహన్, ఏవో శ్రీనివాస్ గౌడ్, ఉల్లాస్, ప్రత్యేక అధికారి ప్రతాప్ రావు, డీఎంసీ సునీత, టీఎంసీ శివకుమార్, సిఓ జ్యోతి, మహిళా సంఘ సమాఖ్య సంఘ ప్రతినిధులు పద్మ, లత,తదితరులు పాల్గొన్నారు.


## సంక్రాంతి వేళ దొంగతనాల పట్ల అప్రమత్తత సీసీ కెమెరాల ఏర్పాటుతోనే నేర నియంత్రణ: మెట్పల్లి సీఐ వి. అనిల్ కుమార్.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 08: మెట్పల్లి పట్టణంలోని కళానగర్ కాలనీలో ఇటీవల జరిగిన దొంగతనం కేసు విచారణలో భాగంగా మెట్పల్లి సీఐ వి. అనిల్ కుమార్. ఎస్ఐ పి. కిరణ్ కుమార్ గురువారం సంఘటనా స్థలాన్ని సందర్శించారు. క్షత్రస్థాయిలో క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలను సేకరించిన అనంతరం, కాలనీ ప్రజలతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగ సి. ఐ. కాలనీ వాసులకి కొన్ని జాగ్రత్తలు ముఖ్య సూచనలు చేయనైనది: విలువైన వస్తువుల భద్రత: సంక్రాంతి పండుగకు ఊళ్లకు వెళ్లే వారు ఇంట్లో అధిక మొత్తంలో నగదు, బంగారు వెండి ఆభరణాలను ఉంచరాదు. వాటిని బ్యాంకు లాకర్లలో లేదా నమ్మకమైన బంధువుల వద్ద భద్రపరుచుకోవాలి. సీసీ కెమెరాల ప్రాముఖ్యత: దొంగతనం జరిగిన తర్వాత నిందితులను పట్టుకోవడమే కాకుండా, దొంగతనాలకు తావు లేకుండా చేయడంలో సీసీ కెమెరాలు 'డిజిటల్ కన్ను'గాపనిచేస్తాయని సీఐ వివరించారు. కళానగర్ వాసుల ఆదర్శం: పోలీసుల పిలుపు మేరకు కళానగర్ కాలనీవాసులు సంయుక్తంగా 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం పట్ల సీఐ హర్షం వ్యక్తం చేశారు. వీరిని ఇతర కాలనీవాసులు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. చివరగా, సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని మెట్పల్లి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా అప్రమత్తత నోటీస్ – మెట్పల్లి పోలీస్ పండుగ పూట ఊరికి వెళ్తున్నారా? అయితే ఈ జాగ్రత్తలు పాటించండి: నగదు, నగలను ఇంట్లో ఉంచకండి. పోలీసులకు




ముందస్తు సమాచారం ఇవ్వండి. మీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోండి. అనుమానితులు కనిపిస్తే వెంటనే డయల్ 100కి కాల్ చేయండి. మీ రక్షణే మా బాధ్యత!

## రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

## ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?

రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్



చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.


## అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!

కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందుకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది.



సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.



అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com